జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :150 పేజీలు 8 వెల : 5 ఆదివారం 15 మార్చి 2026










2లో..

## పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు

బాటిళ్లలో వాటిని సరఫరా చేస్తే కఠిన చర్యలు

తమిళనాడు ఘటనలో డీలర్‌షి రద్దు చేసిన కేంద్రం

ఇంధన సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ఆదేశాలు జారీ



2లో..

## గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు

మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ

కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు

సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి

వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు

ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం

రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు

బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి

రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్



గ్యాస్ గందరగోళం లేకుండా చూడండి



2లో..



ప్రజల కష్టాలు తీర్చేందుకే కూటమి ప్రభుత్వం ఉందని

## భరోసా

పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన పవన్ థింసా నృత్యంతో స్వాగతం పలికిన గిరిజన మహిళలు పార్టీ ఆవిర్భావం సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

గిరిజన హక్కుల పరిరక్షణేఽ ధ్యేయం

గిరిజనులతో మాటామంతి'లో జనసేనాని



2లో..

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్

దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి

అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం.



2లో..

## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు

స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక

రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి

కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు.



## శబరిమలలో మహిళలకు ప్రవేశం

యూ టర్న్ తీసుకున్న కేరళ ప్రభుత్వం

50 ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు

సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం



2లో..

శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్తాన బోర్డు వ్యతిరేకించింది.

## రాజధానిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు

### అమరావతి గ్రామాల్లో పర్యటించిన మంత్రి నారాయణ



అమరావతి:అమరావతిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అండర్ గ్రౌండ్ వాటర్, స్టామ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు. శనివారం అమరావతిలోని అనంతవరం, నెక్కలు గ్రామసభల్లో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రసంగించారు. మౌలిక సదుపాయాల కల్పనపై, గ్రామసభల నిర్వహణపై దృష్టిపెట్టామని చెప్పుకొచ్చారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలోని పనుల్లో ప్రస్తుతం 30 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. 2027 జూన్ నాటికి రాజధానిలో 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్డు,1500 కిలోమీటర్ల లేట్ అవుట్ రోడ్లు పూర్తి అవుతాయని వెల్లడించారు. అమరావతిలో శరవేగంగా ఐకానిక్ భవనాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



2లో..

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం




# పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు

న్యూఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఇక గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ రిఫైనరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్‌పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రిఫైనరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు



గౌహతి:మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర



కరీంనగర్:కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చిగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు




విజయవాడ:రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గందరగోళం లేకుండా చూడండి

**మంత్రులకు సిఎం చంద్రబాబు ఆదేశం**




అమరావతి: గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశంచేశారు. పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ భేటీ అవుతున్నట్లు సీఎంకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని సమస్య లేకుండా ప్రయత్నం చేయాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి.. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు ఉన్నారు.

# అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మొహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.



# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

**అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి**

హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్టు చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

## ఒక్క అభ్యర్థి కోసం ఎగ్జామ్ సెంటర్

నాగర్‌కర్నూలు: సాధారణంగా ఒక్కో పరీక్షా కేంద్రంలో వందలాది మంది ఎగ్జామ్స్ రాస్తుంటారు. కానీ నాగర్‌కర్నూలు జిల్లాలో మాత్రం విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఒక్క విద్యార్థి కోసం ప్రత్యేకంగా ఎగ్జామ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణకు ఒక ఇన్విజిలేటర్, సూపరింటెండెంట్‌ను నియమించారు. ఎగ్జామ్ సెంటర్‌కు పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. ఇదంతా చేసి తీరా ఎగ్జామ్ పెడితే.. ఆ ఒక్క విద్యార్థి ఎగ్జామ్‌కు డుమ్మా కొట్టి అధికారులకు షాకిచ్చాడు. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూలు జిల్లాలో బ్రిడ్జి కోర్సుకు సంబంధించి పరీక్షల కోసం ఇటీవల దరఖాస్తులను స్వీకరించారు. కానీ దీనికి పెద్దగా స్పందన రాలేదు. ఇంటర్ పూర్తి చేసుకున్న వరుణ్ సందేశ్ అనే విద్యార్థి ఒక్కడే పరీక్షకు దరఖాస్తు చేసుకున్నాడు. జనరల్ బ్రిడ్జి కోర్సు మ్యాథమేటిక్స్ పరీక్ష రాసేందుకు ఫీజు చెల్లించాడు. ఒక్కడే విద్యార్థి దరఖాస్తు చేసుకున్నాడని అధికారులు పట్టించుకోకుండా ఉండలేదు. విద్యార్థికి ఆసక్తి ఉందని భావించి, ఆ ఒక్కడి కోసమే జిల్లాలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణకు ఒక ఇన్విజిలేటర్, సూపరింటెండెంట్‌ను కేటాయించారు. అలాగే పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇంతా చేసినా ఆ ఒక్క విద్యార్థి మాత్రం ఎగ్జామ్‌కు హాజరుకాలేదు. దీంతో పరీక్షా కేంద్రం ఖాళీగా కనిపించింది. ఒక్క విద్యార్థి కోసం చేసిన ఏర్పాట్లు అన్నీ వృథా కావడంతో అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు.

## తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి

మెదక్: మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారులో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దు:ఖాన్ని దిగమింగుకొని ఆయన కొడుకు ధనుశ్ పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. తండ్రి మరణించిన పుట్టెడు దు:ఖంలో కూడా, తన భవిష్యత్తు కోసం కన్నీళ్లతో పరీక్షా కేంద్రానికి వచ్చిన ఆ విద్యార్థి.. తన సహచర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు తెలిపారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు (45) అర్ధరాత్రి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఉసిరికపల్లి గ్రామ శివారులో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో నాగరాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.
ఇంటి వద్ద తండ్రి అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతుండగా, తండ్రి కలలను నిజం చేయాలనే పట్టుదలతో ధనుశ్ పరీక్ష రాయాలని నిర్ణయించుకున్నారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

రేపు సోమవారం నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని గురుకుల పాఠశాలను తనిఖీ చేయడం జరిగిందని, ఎందుకంటే పిల్లలకు సంబంధించి పరీక్ష హాల్లో ఫ్యాన్లు లైటింగ్ సదుపాయాలు సరిగా ఉన్నాయా లేవా అని పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో 10వ తరగతి పరీక్ష కేంద్రల్లో పిల్లలకి ఏమైనా ఇబ్బంది కలగకుండా మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసేలాగా సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...అలాగే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటిని ఏర్పాటు చేసేలాగా సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..లోకేష్ అన్న ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని చాలావరకు ఫుడ్ విషయంలో కంప్లైంట్ లు రావడం జరిగిందని వీటన్నింటినీ కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

## దేశ ప్రగతిలో మహిళల స్థానం హర్షనీయం

**ఆక్స్ ఫర్డ్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 14 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలోని జానపాడు రోడ్డు నందు"తిరుమల ఆక్సిఫోర్డ్ స్కూల్" నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మహిళ దినోత్సవం సందర్భంగా ముందుగా "తిరుమల ఆక్సిఫోర్డ్ స్కూల్" డైరెక్టర్ బొల్లా గిరిబాబు అధ్యక్షతన స్కూల్ ప్రిన్సిపాల్ పి. నరేష్ ప్రోత్సాహంతో "ఫెవిక్రైల్ హాబీ ఐడియాస్" వారు బి. వెంకటేష్ (టీఎస్ ఐ) మరియు పి. హరిబాబు (బీడీఈ) వారి ఆధ్వర్యంలో తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు ఆర్ట్ టీచర్ షేక్ ఫర్హా డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు స్కూల్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు ప్రిన్సిపాల్ పి.నరేష్ చేతుల మీదగా షీల్డ్స్ మరియు మెడల్స్ అందజేయడం జరిగింది. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా డైరెక్టర్ బొల్లా గిరిబాబు మాట్లాడుతూ, మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు సమాజానికి మరియు దేశ అభివృద్ధికి కూడా గొప్ప పాత్ర పోషిస్తున్నారు అని చెప్పారు. స్త్రీలు తల్లి, గురువు స్నేహితురాలు, నాయకురాలు వంటి అనేక పాత్రల్లో మహిళలు సమాజాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారు అని చెప్పారు. చదువుతోపాటుగా దేశ ప్రగతిలో మహిళల స్థానం స్థానం పెరగాలని కోరుకున్నారు. విద్యార్థినిలు అన్ని రంగాల్లో పాల్గొంటూ అభివృద్ధిలో ఉన్నత స్థాయికి అందుకోవాలని అభినందించారు. ఈ ప్రోగ్రాం ఇంతటి విజయవంతం కావడానికి కృషి చేసినటువంటి తిరుమల ఆక్స్ఫర్డ్ ఆర్ట్ టీచర్ షేక్ ఫర్హానా ని అభినందించారు.

## నేడు బిజెపి లోకి చేరనున్న పార్థ్వి కన్స్ట్రక్షన్స్ ఎం.డి తుగ్గలి నవీన్ రెడ్డి

రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో చేరిక. భారీ సంఖ్యలో విజయవాడకు తరలి వెళ్ళిన బిజెపి శ్రేణులు.



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

భారతీయ జనతా పార్టీ యొక్క సిద్ధాంతాలు,బలమైన నాయకత్వం లక్షణాల వైపు మొగ్గుచూపి విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం నందు ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అధ్యక్షతన బిజెపి జోనల్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి,కర్నూలు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బసవరాజు ల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి చేరుతున్నట్లు పార్థ్వి కన్స్ట్రక్షన్స్ ఎం.డి తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నుండి 25 వాహనాలతో సుమారు 250 మంది బిజెపి శ్రేణులతో పెద్ద ఎత్తున విజయవాడకు బయలుదేరారు.గ్రామాల అభివృద్ధి, ప్రజలు సేవ చేయడానికి బలమైన నాయకత్వం గల బిజెపి పార్టీలోకి చేరుతున్నట్లు ఆయన తెలియజేశారు.మొట్ట మొదటిసారిగా బిజెపి పెద్దల సమక్షంలో బిజెపి పార్టీ తరఫున సభ్యత్వం తీసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని పార్థ్వి కన్స్ట్రక్షన్స్ ఎం.డి తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి తుగ్గలి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, పత్తికొండ మండల అధ్యక్షులు నరేష్,మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు,మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణ స్వామి,బిజెపి జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రంగయ్య, కిసాన్ మోర్చా మాజీ జిల్లా కార్యదర్శి సురేంద్ర,బిజెపి తాలూకా కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ జట్టును వీడిన కెవిన్ పీటర్సన్

ఐపీఎల్ 2026 సందడి మొదలవ్వకముందే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. టోర్నీ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండగా, ఆ జట్టు మెంటార్‌గా ఉన్న ఇంగ్లాండ్ మాజీ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ సీజన్‌లో తాను ఢిల్లీ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ వేదికగా ఎదిగి, గతంలో ఢిల్లీ జట్టుకే ప్రాతినిధ్యం వహించిన పీటర్సన్, జట్టును వీడటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పీటర్సన్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఆయన హిందీలో పోస్ట్ చేయడం విశేషం. మెంటార్ బాధ్యతలకు కేటాయించాల్సిన సమయం ప్రస్తుతం తన వద్ద లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఐపీఎల్ ప్రేమికులకు ఆయన ఒక తీపి కబురు కూడా చెప్పారు. మెంటార్‌గా జట్టు పక్కన ఉండకపోయినా, కామెంట్రీ బాక్స్‌లో కూర్చుని తన గొంతుతో అభిమానులను అలరిస్తానని పీటర్సన్ హామీ ఇచ్చారు. "ఈ సీజన్‌లో నేను ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా ఉండలేను. ఈ పనికి కావాల్సిన సమయాన్ని నేను కేటాయించలేకపోతున్నాను. ఆటగాళ్లందరికీ ఆల్ ది బెస్ట్. అయితే మిమ్మల్ని కామెంట్రీ బాక్స్‌లో కలుస్తాను. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్. మిమ్మల్ని త్వరలోనే చూడాలని ఉంది" అంటూ పీటర్సన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. గత సీజన్‌లో పీటర్సన్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన పర్వాలేదనిపించింది. సీజన్ ప్రారంభంలో అదరగొట్టినా, చివర్లో తడబడటంతో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయి ఐదో స్థానంలో నిలిచింది. ఐపీఎల్ ప్రారంభానికి కేవలం 14 రోజుల ముందు ఇలాంటి కీలక వ్యక్తి దూరం కావడం ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రిషబ్ పంత్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు ఈసారి ఎలాగైనా కప్పు కొట్టాలని పట్టుదలతో ఉంది. ఇప్పుడు పీటర్సన్ స్థానంలో కొత్త మెంటార్‌ను తీసుకుంటారా లేక ఉన్న కోచింగ్ స్టాఫ్‌తోనే ముందుకు వెళ్తారా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా పీటర్సన్ మెరుపు విశ్లేషణలు కామెంట్రీ బాక్స్ నుంచే వినాల్సి రావడం ఢిల్లీ అభిమానులకు కాస్త నిరాశ కలిగించే విషయమే.

# పనితీరు మెరుగుపరుచుకుని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

### ప్రతి శాఖ సమన్వయంతో లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

### ప్రజల సంతృప్తి శాతాన్ని మెరుగుపరచండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల, మార్చి 14:-**

జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సానుకూలత, ముఖ్య అభివృద్ధి సూచికలు, నియోజకవర్గాల ప్రత్యేక సమస్యలపై జిల్లాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

**జిల్లా ర్యాంకింగ్‌లో ముందంజ**

రాష్ట్రంలోని 28 జిల్లాలను పనితీరు ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించగా, నంద్యాల జిల్లా కాంపోజిట్ ర్యాంకింగ్‌లో 6వ స్థానంలో నిలిచి "లీడర్స్" కేటగిరీలో స్థానం సంపాదించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పురోగతిని మరింత వేగవంతం చేసి రాబోయే సమీక్షలలో ఇంకా మెరుగైన స్థానాన్ని సాధించేలా అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు.

**జిల్లా ఆర్థిక వృద్ధికి ప్రణాళికలు**

రాష్ట్ర స్థాయి ఆర్థిక వృద్ధిలో నంద్యాల జిల్లా వాటాను పెంచేందుకు వివిధ రంగాల్లో సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో జిడిపి సహకారంలో 22వ స్థానంలో ఉన్న జిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకోవడం ప్రగతిని సూచిస్తుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జిల్లా ఆర్థిక వృద్ధిని మరింత పెంచే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి**

జిల్లాలో వ్యవసాయ రంగంలో సానుకూల పురోగతి నమోదైందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది రూ.4,400 కోట్ల నుండి ఈ ఏడాది సుమారు రూ.7,500 కోట్లకు పెరిగినట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పెరగడంతో పాటు బీడు భూములను సాగులోకి తీసుకురావడం మరియు ద్విపంట సాగు ప్రోత్సాహం వంటి చర్యలు ఈ వృద్ధికి దోహదపడ్డాయని చెప్పారు.

**ఉద్యానవన రంగం అభివృద్ధి**

ఉద్యానవన (హార్టికల్చర్) రంగం జిల్లాకు ముఖ్య ఆదాయ వనరుగా మారిందని, ప్రస్తుతం ఈ రంగం ద్వారా సుమారు రూ.7,000 కోట్ల ఆదాయం లభిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అధిక లాభదాయక పంటలు, ఆధునిక సాగు విధానాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

**ప్రజా సేవల నాణ్యతకు ప్రాధాన్యం**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రజలకు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ పంపిణీ, సంక్షేమ సేవలు మరియు ప్రజా సేవల అమలులో పారదర్శకత, సమయపాలన, మర్యాదపూర్వక సేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

**ప్రజా సౌకర్యాల మెరుగుదల**

రవాణా, రోడ్లు, ప్రజా రవాణా సదుపాయాలు, పౌరసరఫరాలు, అన్న క్యాంటీన్లు వంటి సేవల్లో సమయపాలన, పరిశుభ్రత మరియు సేవా నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అందించే సేవలు సమర్థవంతంగా ఉండేలా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రభుత్వంలోని 33 శాఖల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు కొన్ని శాఖల్లో ప్రజల సంతృప్తి కేవలం 35 శాతం మాత్రమే వుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన గూగుల్ షీట్‌లో టాప్ 10 ఉత్తమ మరియు అత్యల్ప పనితీరు కనబరుస్తున్న శాఖల వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే చీ= భరోసా కింద జిల్లాలో సుమారు 2,16,000 మంది లబ్ధిదారులకు ప్రతి నెల దాదాపు రూ.100 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ, ప్రజల నుంచి 91 శాతం మాత్రమే సానుకూల స్పందన వస్తోందన్నారు. లోపాలను సరిదిద్ది ప్రజల సంతృప్తిని 98 శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో సుమారు 90 శాతం మంది మాత్రమే రేషన్ తీసుకుంటున్నారని, మిగిలిన 10 శాతం మంది ఎందుకు రేషన్ పొందడం లేదో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వలస వెళ్లిన వారు గుంటూరు వంటి ఇతర ప్రాంతాల్లో రేషన్ పొందే సౌకర్యం ఉన్నప్పటికీ, జిల్లాలో పంపిణీ శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం రేషన్ పంపిణీపై ప్రజల సంతృప్తి స్థాయి 84 శాతం మాత్రమే ఉందన్నారు.

ఏపీఎస్ఆర్‌టిసి సేవల పనితీరును 90 శాతం కంటే ఎక్కువ స్థాయికి తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. అన్న క్యాంటీన్ల విషయంలో సమయపాలన, పరిశుభ్రత, వేడి ఆహారం వడ్డించడం వంటి అంశాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, నంద్యాలలో సెంట్రలైజ్డ్ కిచెన్ లేకపోవడంతో కర్నూలు లేదా కడప నుంచి ఆహారం రావడం వల్ల కొన్నిసార్లు వేడి తగ్గిపోవడం, వడ్డనలో ఆలస్యం జరుగుతున్నట్లు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్యాంటీన్ల స్థలాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో ఫీడ్‌బ్యాక్ రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ముఖ్యంగా తక్కువ రేటింగ్ ఉన్న మొదటి 10 విభాగాలు (బాటమ్-10) మరియు 75 శాతం కంటే తక్కువ రేటింగ్ పొందిన శాఖలను గుర్తించి వాటి పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టిసి బస్ స్టేషన్లు, ఆర్‌ఓఆర్ సర్వే, పాట్‌హోల్స్, ట్రాన్స్‌పోర్ట్ ట్యాక్స్, వాహనం, యూరియా, ఇసుక, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు సారథి సేవలు ఉన్నట్లు తెలిపారు. అలాగే మైనారిటీ వెల్ఫేర్, టెంపుల్ సర్వీసెస్, ఏపీ ఎండోమెంట్స్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, శానిటేషన్ (ఎంఎ ఙ యూడీ), కాలేజియేట్ ఎడ్యుకేషన్, హౌసింగ్, రిజిస్ట్రేషన్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా తక్కువ పనితీరు కనబరుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. తక్కువ రేటింగ్ పొందిన అన్ని శాఖలు తమ పనితీరును మెరుగుపరచి ప్రజల నుంచి సానుకూల స్పందన పొందేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

విద్య మరియు సామాజిక రంగాలపై దృష్టి

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల హాజరు, బోధన నాణ్యత, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యాస పురోగతిని తల్లిదండ్రులకు సమయానుకూలంగా తెలియజేయాలని తెలిపారు.

**శాఖల పనితీరు విశ్లేషణ**

జిల్లాలోని వివిధ శాఖల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగా విశ్లేషించి గ్రేడింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంచి పనితీరు కనబరుస్తున్న శాఖలను అభినందిస్తూ, ఇతర శాఖలు కూడా ఉత్తమ ప్రమాణాలను సాధించేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.

జిల్లాలోని 50 శాఖల పనితీరును విశ్లేషించి వాటికి గ్రేడింగ్ ఇచ్చారని... సహకార, అటవీ మరియు ఆహార శుద్ధి శాఖలు అత్యల్ప పనితీరుతో 'జ' గ్రేడ్‌లో నిలిచాయన్నారు. మత్స్యశాఖ, సెకండరీ హెల్త్ మరియు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖలు 'దీ' గ్రేడ్‌లో ఉన్నాయని... మార్కెటింగ్, పశుసంవర్ధక, ఇంధన, ఇంటర్మీడియట్ విద్య, పౌరసరఫరాలు, ఫైనాన్స్, మైన్స్ అండ్ జియాలజీ, స్వచ్ఛాంధ్ర, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, సాంకేతిక విద్య మరియు సాంఘిక సంక్షేమ శాఖలు 'ూ' మరియు 'ూం' గ్రేడ్‌లలో నిలిచాయని కలెక్టర్ తెలిపారు.

**డేటా ఆధారిత పరిపాలన**

పనితీరు అంచనాలకు సంబంధించిన మాస, త్రైమాసిక, వార్షిక డేటాను ఖచ్చితంగా నమోదు చేయాలని, అన్ని శాఖలు సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

**ప్రజలతో అవుట్‌రీచ్ కార్యక్రమాలు**

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి అందిన లబ్ధులను వివరించే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సమాచారం అందించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ.**



కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు

## తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలు సస్పెన్షన్



తాడికొండ తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలు సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాశు క్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూమి మ్యుటేషన్ వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా, లోపబోయిష్టంగా చేపట్టడం పట్ల విచారణ చేపట్టి తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో సహా ఇద్దరు వీఆర్వోలను సస్పెన్షన్ చేశారు. ఇటువంటి తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సంఘటనతో హెచ్చరించారు. ఇందులో భాగంగా తహసిల్దార్ పి. మెహర్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్.హనుమంతరావు, తాడికొండ - 3 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి టి.బ్రహ్మయ్య, తాడికొండ - 4 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి జి.రాంబాబులను సస్పెన్షన్ చేశారు.

## అహోబిల మఠం నూతన సీఏఓ వేణుగోపాల స్వామిని కలిసిన నంద్యాల మార్కెట్ ప్రసాద్---

**నంద్యాల మా ప్రతినిధి మార్చి 14:**



శ్రీ అహోబిలం మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆదేశానుసారం అహోబిలం మఠం నూతన ముఖ్య కార్యనిర్వహణాధికారిగా (సీఏఓ) బాధ్యతలు స్వీకరించిన కేపీ వేణుగోపాలన్ (కేపీ రమేష్) స్వామిని నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖుడు మార్కెట్ ప్రసాద్ శనివారం గౌరవపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన స్వామివారికి మార్కెట్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా సమర్పించి సత్కరించారు. అహోబిలం మఠం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మఠం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. అహోబిలం మఠం వైభవం దేశవ్యాప్తంగా మరింత విస్తరించాలని, మఠం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మార్కెట్ ప్రసాద్ తెలిపారు. స్వామివారిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆధ్యాత్మిక అంశాలపై వారు పరస్పరం చర్చించుకున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాలతో చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**రికార్డులు లేని 16 వాహనాలు స్వాధీనం 14 సస్పెక్ట్ షీటర్లు, రెడ్ శాండల్ స్మగ్లర్లుకు కౌన్సిలింగ్లి అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు...చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక**



**కడప భ్యూరో ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుఝామున జిల్లాలోని మైదుకూరు సబ్ డివిజన్ చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా మైదుకూరు డి.ఎస్పీ శ్రీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. తనిఖీ ల్లో రికార్డులు లేని 16 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు ఇస్తున్నారని రికార్డులు లేని వాహనాలు కొనుగోలు చేయ వద్దని, కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు సూచించారు.రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, రెడ్ శాండల్ స్మగ్లర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై, ఉమెన్ సేఫ్టీ గురించి మైదుకూరు డి.ఎస్పీ శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారు ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని మైదుకూరు డి.ఎస్పీ శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారు సూచించారు.కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లో మైదుకూరు డి.ఎస్పీ శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారు, మైదుకూరు రూరల్ సి.ఐ శివ శంకర్, ఖాజీపేట సి.ఐ వంశీధర్, బద్వేల్ సి.ఐ క్రిష్నయ్య మరియు ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనహృదయనేత అమ్మపల్లి . శీనన్నకు జనం కన్నీటి వీడ్కోలు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అంతిమయాత్రలో అశేషజనవాహిని భావోద్వేగం.పాడేమోసి కడసారి వీడ్కోలు పలికిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమ్మపల్లి.శ్రీనివాస్ రెడ్డి మృతితో అభిమానులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు దుఃఖ సాగరములో మునిగిపోయారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు తపన పడిన తమ అభిమాన నాయకుణ్ణికి కడసారి వీడ్కోలు పలకడానికి అశేషంగా తరలివచ్చిన వారితో అమ్మపల్లి జనసంద్రం అయ్యింది. భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి.పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కన్నీటిపర్యంతమై తీవ్ర భావోద్వేగానికి గురైనారు. శ్రీనివాస్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి పాడే మోసి కడసారి వీడ్కోలు పలికారు. శ్రీనివాస్ రెడ్డి మృతి వ్యక్తిగతంగా తనకు,ప్రజలకు,పార్టీకి తీరని లోటని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎం.ఎల్.ఏ అల.వెంకటేశ్వర రెడ్డి,గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి,రఘుపతి రెడ్డి,రాజమహేంద్ర రెడ్డి,వేణు యాదవ్,బాలేశ్వేర్ రెడ్డి,కుమార్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,సేనాపతి,పురుషోత్తం రెడ్డి,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

# సిద్ధిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎస్ఎస్ సి-2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు. పరీక్ష గదులలో ఎలాంటి పుస్తకాలు, చార్ట్ లు, ఉండకూడదని ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు టౌన్‌లోని ఫాతిమా మస్జిద్‌లో కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు అమీర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్,పోరుమామిళ్ళ మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, ఓబుల్ రెడ్డి రమణ రెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, బాదిరెడ్డి వీర రెడ్డి, మున్సిపాలిటీ మాజీ పట్టణ అధ్యక్షుడు కుంకుల రాంబాబు, పాలకొండ రాజశేఖర్ రెడ్డి, అశోక్ కుమార్ రాజు, సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు. కృష్ణ యాదవ్, ప్రహ్లాదు రెడ్డి, బాలిరెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి, మాచుపల్లి కృష్ణారెడ్డి, తో పాటు పలువురు టిడిపి నాయకులు,స్థానిక ముస్లిం సోదరులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన.

**నంద్యాల మార్చి 14:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



పేదల కష్టాలను తీర్చి,వారి సంక్షేమానికి బాటలు వేసేందుకు ఆవిర్భవించినదే జనసేన పార్టీ అని నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురు బాబు, దండు మురళి ,అన్నారు జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాలపట్టణంలోని శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, అందులో భాగంగా నందమూరి నగర్ ఎస్ ఆర్ బి సి కాలనీలో ఉన్నటువంటి పరివర్తన లైఫ్ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నంద్యాల జనసేన పార్టీ నాయకులు భవనాసి వాసు, మారాసు గురు బాబు, దండు మురళి, ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భవనాసి వాసు మాట్లాడుతూ మా జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు ఈరోజు పట్టణంలో కూడా జనసేన పార్టీ జెండాను ఎగరవేసి ఆవిర్భావం సందర్భంగా కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టామని ఇలానే ముందు ముందు కూడా జనసేన పార్టీ నంద్యాల జిల్లాలో మరింత బలపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ పరివర్తన లైఫ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జనసేన నాయకులు మారాసు గురుబాబు ,దండు మురళి ,కు హృదయపూర్వకధన్యవాదాలుతెలియజేశారు ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు మాట్లాడుతూ ఈరోజు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మా అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈరోజు నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో జనసేన పార్టీ నాయకులు భవనాసి వాసు ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా కేక్ కటింగ్ ను జనసైనికులు వీర మహిళలు కార్యకర్తలు మధ్య ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం అనేది శుభపరిణామం అని అన్నారు అలానే మేము కూడా ఈ పరివర్తన లైఫ్ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇలానే ప్రతి ఆవిర్భావ దినోత్సవాలు నంద్యాల జిల్లాలో ఘనంగా నిర్వహిస్తామని పార్టీని కూడా బలోపేతానికి మా వంతుగా కలిసికట్టుగా ముందుకు వెళ్తామని తెలిపారు, ఈ సందర్భంగా జనసేన నాయకులు దండు మురళి కృష్ణ మాట్లాడుతూ జనం కోసం పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాల కోసం పుట్టిన పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు అలానే మా అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు ఇలానే ప్రతి సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కలిసికట్టుగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు, అనంతరం ఈ కార్యక్రమంలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు భవనాసి వాసు, మారాసు గురుబాబు, దండు మురళీకృష్ణ, నాగి వెంకటేశ్వర్లు, పరివర్తన సెంటర్ నిర్వాకుడు అబ్రహం పలువురు జనసేన నాయకులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని

# ఏపీలో పూర్వీకుల స్థలాల రిజిస్ట్రేషన్‌లో వీడిన చిక్కులు

**కొత్తగా మార్గదర్శకాలు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదుఏపీలో పూర్వీకుల నుంచి వచ్చిన స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.. పూర్తి వివరాలివేఏపీలో పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌కు చిక్కుముడులు వీడాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ అవసరం లేదు. సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఏపీ ప్రభుత్వం తెలిపింది.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వంగా పూర్వీకుల నుంచి వచ్చే వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ భూముల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన వివాదాలకు పరిష్కరించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర (నాన్ యూఎల్‌బీ) స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదని తెలిపారు. అయితే స్థలం యజమానులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రభుత్వం జారీ చేసిన ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని ఆదేశించారు.చాలామందికి వారసత్వంగా పూర్వీకుల నుంచి వ్యవసాయేత భూములు వచ్చాయి. అయితే భూముల రిజిస్ట్రేషన్ చేసేందుకు హక్కు ఉన్నట్లు వీరి ఎలాంటి ఆధారాలు లేవు. అందుకే భవిష్యత్తులో చిక్కులు ఎదురవ్వకుండా రెవెన్యూ అధికారుల నుంచి యాజమాన్య హక్కు ఉన్నట్లుగా పొజిషన్ సర్టిఫికెట్ తీసుకురమ్మని రిజిస్ట్రార్లు అడుగుతున్నారు. అయితే రెవెన్యూ శాఖ నుంచి సర్టిఫికెట్ తీసుకోవడం ఇబ్బంది అవుతోంది. అందుకే ఈ ఇబ్బందులకు పరిష్కారంగా, వివాదాలను నివారించేందుకు ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది..

అంతేకాదు ఈ భూముల (గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాలు) రిజిస్ట్రేషన్ సమయంలో ఇంకో సూచన చేశార. అంతేకాదు ఈ ఆస్తి వారసత్వంగా వచ్చిందని, ఇతరులకు హక్కు లేదని, నిషేధిత జాబితా (22ఏ)లో లేదని కచ్చితంగా డాక్యుమెంట్‌లో స్పష్టంగా ప్రస్తావించాలి. రిజిస్ట్రేషన్ చేయబోయే స్థలానికి పూర్తి హక్కుదారు తామేనని సెల్ఫ్ డిక్లరేషన్ కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఒకవేళ రిజిస్ట్రేషన్ సమయంలో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం హెచ్చరించింది. అంతేకాదు రిజిస్ట్రార్లు ఆధార్ ఆధారంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకవేళ కుటుంబ వివాదాలు, ప్రభుత్వ భూమి అనే అనుమానాలు వస్తే కనుక ఆ భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేస్తారు.. ఆ అధికారం అధికారులకు ఇచ్చింది ప్రభుత్వం. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌పై కీలక నిర్ణయం తీసుకుంది.



## జనసేన పార్టీ 13వ ఆవిర్భావం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారంనాడు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. నియోజకవర్గ తాలూకా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, యువనేత ఇరిగెల భరత్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం వద్ద జనసేన పతాకాన్ని ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. జై జనసేన.జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశించిన మార్పు కోసం, సిద్ధాంతాల కోసం ప్రతి జనసైనికుడు సైనికుడిలా పనిచేయాలి. రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా పుట్టిన జనసేన పార్టీ, నేడు ప్రజల గుండెల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుంది. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్, డాలు.రత్నమయ్య, సజ్జల నాగేంద్ర, మిద్దె రాంపుల్లయ్య, దూదేకుల బాబు, మా భాష , బండి హరి మరియు జనసైనికులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అహోబిలం మఠం సీఈఓ గా కిడాంబి వేణుగోపాల్

**ఉదయం న్యూస్ అహోబిలం**



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం మఠం ముఖ్య కారణం నిర్వహణ అధికారిగా కీడాంబి వేణుగోపాల్ స్వామి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆదేశాల మేరకు అహోబిలం మఠం సీఈఓ గా ఆయన చార్జి తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ వైద్యులు, వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఎం.డి, అహోబిలం స్వాతి వైద్యశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ సారెడ్డి నరసింహారెడ్డి, మేనేజర్ మాధవన్ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## విట్ట శ్రీనివాస్ రెడ్డి అంతిమయాత్రలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



తన చివరి మజిలీకి శ్రీనివాస్ రెడ్డి ని భుజాలపై మోసిన ఎమ్మెల్యే.కన్నీటి పర్యంతమై కడసారి వీడ్కోలు చెప్పారు.తెలియని పాశం వెంటపడి రుణం తీర్చుకో మంటుంది నీ భుజం మార్చుకోమంటుంది అని ఆనాడు ఆచార్య ఆత్రేయ రాసిన గీతం నేటికీ ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తుంది.సరిగ్గా అలాంటి సన్నివేశమే నేడు పెద్దమందడి మండలం అమ్మపల్లి లో చోటుచేసుకుంది.ఎంతో మంది మదిలో సుస్థిర స్థానం సంపాదించుకొని ప్రజా నాయకుడిగా పేరొంది అశువులు బాసిన నాయకుడి అంతిమయాత్రలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని శ్రీనివాస్ రెడ్డి పాడేమోశారు శ్రీనివాస్ రెడ్డి మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం రాత్రి అమ్మపల్లి చేరుకునీ ఆయన మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.శనివారం ఉదయం 10 గంటలకు అమ్మపల్లి చేరుకొని ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు.మూడు, నాలుగు గంటల పాటు అక్కడే ఉన్న ఎమ్మెల్యే ఆయన పాడె మోసి కన్నీటితో చివరి వీడ్కోలు పలికారు.ఆస్తుల కంటే అప్తులను సంపాదించుకోవడమే అసలైన జీవితం అని శ్రీనివాస్ రెడ్డి అంతిమ యాత్ర కనులకు కట్టినట్లుగా చూపించిందంటూ ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

## 14 సంవత్సరాల లోపు పిల్లలకు టీకా శిబిరం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేల్ పట్టణంలోని గాంధీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు సంబంధించి బాలికలకు టీకా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి హాజరయ్యారు. 14 సంవత్సరాల లోపు బాలికలకు టీకా వేయడం ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించవచ్చని వైద్యులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని సూచించారు. అనంతరం మార్చి 8 ఉమెన్స్ డే కి అనుబంధంగా లీడ్స్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ పద్మావతి ని, డాక్టర్ లక్ష్మీదేవిని, డాక్టర్ సౌమ్య ని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# గ్రామ పంచాయతీలకు మరో రూ.640 కోట్లు విడుద: మంత్రి సీతక్క

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మంత్రి సీతక్క మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మరో రూ.640 కోట్లు విడుదల చేసింది.
ఇంతకుముందు కూడా ఇదే మొత్తంలో నిధులు విడుదల చేయగా, తాజా విడతతో కలిపి 2024–-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం బకాయిల చెల్లింపులు
విషయాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు, ఇతర నివేదికలను కేంద్రానికి సమయానికి సమర్పిస్తున్నందున నిధుల విడుదల వేగవంతమైందని ఆమె పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలు చేస్తున్నందుకు గుర్తింపుగా కేంద్రం ఈ నిధులను విడుదల చేసినట్లు మంత్రి వివరించారు.

## ఛార్మినార్ ప్రాంతంలో బూజు పట్టిన డ్రై ఫ్రూట్స్ స్వాధీనం?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్‌లోని ఛార్మినార్ ప్రాంతంలో బూజు పట్టిన డ్రై ఫ్రూట్స్‌ను నిల్వ ఉంచిన గోడౌన్‌పై బహదూర్‌పురా పోలీసులు దాడి చేసి భారీగా స్వాధీనం చేసుకున్నారు.ఆహార భద్రతకు విరుద్ధంగా నిల్వ ఉంచిన ఈ ఫంగస్ పట్టిన డ్రై ఫ్రూట్స్ ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.నాసిరకం మరియు బూజు పట్టిన ఆహార పదార్థాలను మార్కెట్‌లో విక్రయించడం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఇటువంటి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సామాన్యుడిపై ముప్పేట దాడి?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి మాట్లాడుతూ. ఫిబ్రవరిలో ద్రవ్యోల్బణం పంజాఆహార వస్తువుల ధరలు పైపైకిపల్లెల్లోనే భారం అధికంత్వరలో గ్యాస్‌తో మరింత ఆజ్యం. అధిక ధరలతో దేశంలో సామాన్యుడి వంటింటి బడ్జెట్ తలకిందులవుతోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలతో సతమతమవుతున్న ప్రజలపై ద్రవ్యోల్బణం మరోసారి పంజా విసిరింది. గురువారం ప్రభుత్వం విడుదల చేసిన ఫిబ్రవరి నెలకు సంబంధించిన రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. జనవరిలో 2.74 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం..కేవలం నెల రోజుల్లోనే 3.21 శాతానికి ఎగబాకింది. ఈ ధరలు సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నాయి.
అమెరికా యుద్ధోన్మాద చర్యలతో పశ్చిమాసియాలోని ఉద్రిక్తతలు భవిష్యత్తులో ధరలకు మరింత ఆజ్యం పోయనున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ముఖ్యంగా ఆహార వస్తువుల ధరలు సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. జనవరిలో 2.13 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం, ఫిబ్రవరిలో ఏకంగా 3.47 శాతానికి చేరడం ఆందోళనకరం. కేవలం నెల రోజుల్లోనే 47 బేసిస్ పాయింట్ల మేర భారం పెరిగింది. టమోటా 45.29 శాతం, కాలీఫ్లవర్ 43.77 శాతం చొప్పున ఎగిసిన కూరగాయల ధరలు చుక్కలను చూపిస్తున్నాయి. వెండి ఆభరణాలపై ఏకంగా 160.84 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావడం గమనార్హం:
పల్లెల్లోనే ధరల కష్టం, నగరాల కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే ధరల ఒత్తిడి ఎక్కువగా ఉండటం ఆందోళనకర అంశం. ఫిబ్రవరిలో పట్టణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 3.02 శాతంగా ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో అది 3.37 శాతానికి చేరింది. మౌలిక వసతులు, రవాణా ఖర్చులు పెరగడంతో గ్రామాల్లోని నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలపై ఈ ప్రభావం తీవ్రంగా పడుతోంది.
తెలంగాణలో రెట్టింపు, దేశంలోని పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో మరింత ఎక్కువ ద్రవ్యోల్బణం చోటు చేసుకుంది. జాతీయ సగటు 3.21 శాతంకంటే, తెలంగాణలో ఏకంగా 5.02 శాతం ద్రవ్యోల్బణం నమోదయ్యింది. అంటే దేశవ్యాప్తంగా ధరల పెరుగుదల ఒకలా ఉంటే, తెలంగాణలో అది రెట్టింపు స్థాయిలో ఉంది. రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా తెలంగాణ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ప్రభుత్వాలు ధరలను అదుపు చేయడంలో విఫలమైతే, సామాన్యుడి పరిస్థితి మరింత దయనీయంగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# అంకాలమ్మ తల్లి తిరుణాలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం

**నంద్యాల మార్చి 14:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



గోస్పాడు మండలం, సాంబవరం గ్రామంలో వెలసియున్న శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవ ఆహ్వాన పత్రికను నంద్యాల మంత్రి గారి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు శనివారం అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామంలో శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని. పండుగ రోజున ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన "ఎద్దుల బల ప్రదర్శన" (బండ లాగుడు పోటీలను) ప్రారంభించవలసిందిగా మంత్రి ఫరూక్ గారిని సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి , సాంబవరం గ్రామ మాజీ సర్పంచ్ జూపల్లి రామగోపాల్ రెడ్డి , టిడిపి నాయకులు జూపల్లి రామ భూపాల్ రెడ్డి ,జూపల్లి వెంకటరమణారెడ్డి , వాల్మీకి సంఘం సభ్యులు ఎస్ ఆదినారాయణ ,గోపవరం చంద్రుడు ,ఎం వెంకటయ్య చెన్నూరు నాగేంద్ర ,కొత్తపల్లి నాగలింగం ,కడియాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# వైవియు స్థాయిని దిగజార్చ వద్దు...

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



యోగి వేమన విశ్వవిద్యాలయానికి ఛాన్సెలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ వస్తే ప్రయివేట్ కల్యాణ మండపంలో స్నాతకోత్సవాన్ని నిర్వహించడం సిగ్గు చేటని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్, వైవియు పరిరక్షణ కమిటీ కన్వీనర్ అమృత కుమార్, కో కన్వీనర్ భరత్ సింహ అన్నారు. శనివారం కడప లోని ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవియు ఇప్పటి వరకు జరిగిన స్నాతకోత్సవాలన్ని వైవియు లోనే చాలా ఘనంగా జరిగాయాన్నారు. కానీ ఇప్పుడు జరిగిన స్నాతకోత్సవం పేలవంగా జరిగిందన్నారు. ఒక్కో విద్యార్థి 2 వేల రూ. పైగా ఫీజు లు చెల్లించి, ఒరిజినల్ డిగ్రీ పట్టా కోసం వచ్చిన వారికి భోజనం కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. 5 వేల మంది సామర్థ్యం ఉండి, ఘనంగా నిర్వహించే విధంగా వున్నా వైవియు సెంట్రల్ లైబ్రరీ ని కాదని, వెయ్యి మంది కూడా సామర్థ్యం లేని డిఎస్ఆర్ కళ్యాణ మండపంలో స్నాతకోత్సవాన్ని నిర్వహించి వైవియు పరువు తీశారని అన్నారు. పిహెచ్ డి, పీజీ డిగ్రీ విద్యార్థుల నుండి వేల రూపాయలు కాన్వకేషన్ ఫీజు కింద వసూలు చేసి, చాలా నాసిరకమైన పేపర్ ను డిగ్రీ పట్టా అని విద్యార్థుల చేతుల్లో పెట్టడం అవమానకరం అన్నారు. మొత్తం గా వైవియు లో నిర్వహించాల్సిన స్నాతకోత్సవాన్ని ప్రయివేట్ కల్యాణ మండపం లో చెత్త గా నిర్వహించి, వైవియు పరువును బజారు లో వైవియు అధికారులు తీశారని విద్యార్థి నాయకులు అన్నారు.

# అన్నదాతలు ఎప్పుడూ సుఖంగా ఉండాలి

**రాయచోటి, మార్చి 14: (ఉదయం ప్రతినిధి)**



పదిమందికి పట్టెడన్నం పెట్టే అన్నదాతలు ఎప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకాంక్షించారు.జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి అందాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందులో భాగంగా జిల్లాలో మూడవ విడత కింద రెండు రోజుల క్రితం జిల్లా లో రూ.1,88,408మంది రైతులకు రూ.108 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని చెప్పారు .శనివారం అన్నదాత సుఖీభవ, జల ధార, ఉపాధి హామీ తదితర ముఖ్యమైన అంశాలపై అధికారులతో సమగ్రంగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయలసీమ ప్రాంతంలో కరువు జిల్లాగా ఉందని ప్రతి సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉంటుందని కాబట్టి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నదుల అనుసంధానం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని స్వర్ణాంధ్ర - 2047లోని దాదాపు 10 సూత్రాలను ఆధారంగా ప్రాజెక్టు జలధార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజుకు సుమారు 20 వేల నుండి 30 వేల వరకు కార్మికులు అందుబాటులో ఉండటంతో చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ కాలువల శుభ్రపరిచే పనులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో దాదాపు 70 వరకు పనులను గుర్తించి, అవసరమైన చోట్ల మెషిన్ల సహాయంతో శు భ్రపరిచే పనులు నిర్వహించారు. ఈ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు బడ్జెట్ కోరలేదని, జిల్లాలో అందుబాటులో ఉన్న నిధులతోనే సుమారు రూ.1 కోటి 70 లక్షల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేశారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతి మండలంలోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో , ఇరిగేషన్ అధికారులు కలిసి చెరువులకు నీరు చేరే విధంగా కార్యాచరణ రూపొందించామని, ఫలితంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలలో నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఇటీవల వచ్చిన రెండు సార్లు కురిసిన అకాల వర్షాల కారణంగా కురిసిన వర్షాలను సమర్థవంతంగా నిల్వ చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సాధారణంగా పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలంటే వేల కోట్ల రూపాయలు, భూసేకరణ మరియు అనేక సంవత్సరాల సమయం అవసరం అవుతుందని, కానీ తక్కువ వ్యయంతో ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు.గత ఏడాది ఆగస్టు నెలలో జిల్లాలో ఉపరితల జలాలు ) కేవలం 3 టిఎంసీలుగా ఉండగా, ప్రస్తుతం అవి 14 టిఎంసీలకు పెరిగాయి. అంటే 11 టిఎంసీల పెరుగుదల నమోదైంది. ఒక టిఎంసీ నీటితో సుమారు 10,000 ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అంచనా. ఈ లెక్కన లక్ష ఎకరాలకు పైగా సాగుకు నీరు అందే అవకాశం ఏర్పడిందన్నారు.అలాగే భూగర్భ జలాల పరంగా కూడా జిల్లాలో సుమారు 35 టిఎంసీల మేర నీటి నిల్వ పెరిగినట్లు వెల్లడించారు. ఎటువంటి కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించకుండా కేవలం ఫీడర్ ఛానల్స్ శు భ్రపరిచడం ద్వారా ఈ స్థాయి ఫలితాలు సాధించగలిగామని జిల్లా కలెక్టర్ అన్నారు.సాటిలైట్ చిత్రాల ఆధారంగా పరిశీలించినప్పుడు గత సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటితో పోలిస్తే ఈ సంవత్సరం ఫిబ్రవరి చివరికి జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు వంటి నీటి వనరుల విస్తీర్ణం సుమారు 11,341 ఎకరాలు పెరిగినట్లు తెలిపారు. ఇదే సమయంలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నదాత సుఖీభవ పథకం కింద మూడో విడతగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలను కలిపి మొత్తం 1 లక్ష 88 వేల మంది రైతులకు సుమారు రూ.108 కోట్ల ఆర్థిక సహాయం విడుదల చేయబడుతోంది. ఇందులో ఈ నియోజకవర్గానికి మాత్రమే రూ.22 కోట్ల రూపాయలు విడుదల అవుతున్నాయి.
ఇప్పటివరకు మొదటి, రెండో, మూడో విడతలను కలిపి ఈ నియోజకవర్గంలోనే సుమారు రూ.75 కోట్ల సహాయం అందించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం రూ.254 కోట్ల రూపాయలు రైతులకు అందించబడినట్లు తెలిపారు. రైతుల ఆర్థిక భారం తగ్గించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.పాత అన్నమయ్య జిల్లా ప్రాతిపదికన
నియోజకవర్గాల వారీగా అన్నదాత సుఖీభవ - పి.ఎం.కిసాన్ మూడవ విడత వివరాలు.1.నియోజకవర్గం : రాయచోటి రైతుల సంఖ్య : 39,031
అన్నదాత సుఖీభవ లబ్ది మొత్తం రూ.15.61 కోట్లు, పి.ఎం.కిసాన్ లబ్ది మొత్తం రూ.6.66 కోట్లు, మొత్తం రూ.22.27 కోట్లు.2.నియోజకవర్గ: పీలేరు.రైతుల సంఖ్య : 38,490
అన్నదాత సుఖీభవ లబ్ది మొత్తం రూ.15.40 కోట్లు, పి.ఎం.కిసాన్ లబ్ది మొత్తం రూ.6.75 కోట్లు, మొత్తంగా రూ.22.15 కోట్లు.3.నియోజకవర్గం : మదనపల్లి.రైతుల సంఖ్య : 20,162
లిఅన్నదాత సుఖీభవ లబ్ది మొత్తం రూ. 8.06 కోట్లు, పి.ఎం.కిసాన్ లబ్ది మొత్తం రూ.3.66 కోట్లు, మొత్తంగా రూ.11.72 కోట్లు.4.నియోజకవర్గం : తంబలపల్లి.రైతుల సంఖ్య : 44,867
అన్నదాత సుఖీభవ లబ్ది మొత్తం రూ.17.95 కోట్లు, పి.ఎం.కిసాన్ లబ్ది మొత్తం రూ.7.83 కోట్లు, మొత్తంగా రూ.25.78 కోట్లు.5.నియోజకవర్గం : రాజంపేట.రైతుల సంఖ్య : 21,236
అన్నదాత సుఖీభవ లబ్ది మొత్తం రూ.8.49 కోట్లు, పి.ఎం.కిసాన్ లబ్ది మొత్తం రూ.3.82 కోట్లు, మొత్తంగా రూ.12.31కోట్లు.6.నియోజకవర్గం : కోడూరులి.రైతుల సంఖ్య : 24,622
అన్నదాత సుఖీభవ లబ్ది మొత్తం రూ.9.85 కోట్లు, పి.ఎం.కిసాన్ లబ్ది మొత్తం రూ.4.35 కోట్లు, మొత్తంగా రూ.14.20 కోట్లు.ఇందులో మొత్తం 1,88,408 మంది రైతులకు దాదాపుగా రూ. 108కోట్లు జమ చేయడం జరిగింది.అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రాయచోటి నియోజకవర్గం లోని 39.031 మంది రైతులకు 22.27 లక్షల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. రైతు సాధికార సంస్థ అన్నమయ్య జిల్లా వారి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనల ను సందర్శించారు.
ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం క్రింద తేది. 16.3.2026 నుండి 29.04.2026 గాలుకుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి, మార్కెటింగ్ యాప్ చైర్మన్ రామ చంద ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుడికి అండగా నిలిచిన బీసీ ఇందిరా రెడ్డి

**కొలిమిగుండ్ల మార్చి 14 (ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల గ్రామంలో నిర్వహించిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరుకావడానికి వెళ్తున్న సందర్భంగా, అదే గ్రామానికి చెందిన వికలాంగుడు తపాలా చౌడయ్య బీసీ ఇందిరా రెడ్డిని కలిసి తన సమస్యను వివరించారు. సంవత్సరం క్రితం జరిగిన రైలు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, ఇంకా ప్రభుత్వం నుండి పింఛన్ మంజూరు కాలేదని ఆయన ఆమెకు తెలియజేశారు. చౌడయ్య పరిస్థితిని సానుభూతితో విన్న బీసీ ఇందిరా రెడ్డి, ప్రభుత్వం ద్వారా పింఛన్ మంజూరు అయ్యే వరకు తన సొంత నిధుల నుండి ప్రతి నెల రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. వికలాంగులు మరియు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలబడటం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆమె తెలిపారు.అదేవిధంగా, సంబంధిత అధికారులతో మాట్లాడి చౌడయ్యకి ప్రభుత్వం నుండి పింఛన్ త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని కూడా ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆమె సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మూలె రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, గూలి రామచంద్రారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన భాగవత సప్తాహ పఠనం

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



వైఎస్ఆర్ కడప జిల్లా బి మఠం
మండలం బ్రహ్మం సాగర్ సమీపం శ్రీ శ్రీ శ్రీ అవ దూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వామి 112 ఆరాధన సందర్భంగా ఈ నెల 8 నుంచి శని వారం 14 తేదీ వరకు నిర్వ హించిన భాగవత సప్త హ పఠనం విజయ వంతంగా ముగిసింది. ఆలయం చుట్టూ మహిళల చే ఓం నమో భగవతే వాసు దేవాయ అంటూ కలశ.ప్రదర్శనం నిర్వ హించారు తర్వాత బ్రహ్మంసాగర్ లో భాగవత పండి తులు,మహిళలుతదితరులు అవ బృత స్నానం నిర్వ హించారు. భాగవత పండితులకు భాగవత సప్తాహ పఠణం నిర్వాహకులు అయిన బొమ్మ వీర గోపాల్ రెడ్డి గారు భాగవత పఠణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బొమ్ము వీరగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణరెడ్డి స్వామి 112 వ ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని, ఈ దేవాలయము నందు భాగవత సప్తాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయదలచి నేను పిలిచిన వెంటనే పులివెందుల, కర్నూలు, బద్వేలు, పెద్ద చీయ పాడు రెడ్డి పల్లె, సావిశెట్టిపల్లె, చిన్నయ్య గారి పల్లె తదితర ప్రాంతాల నుంచి వివిధ పండితులు మేధావులు తరలివచ్చి ఈ బృహత్ కార్యక్రమాన్ని ఎనిమిది రోజులపాటు అత్యద్భుతంగా చదివి భక్తులకు వినిపించి లోకం అంటే ఏమిటో తెలియజేసి ఈనాడు జరిగే ప్రతి అంశాన్ని ఆనాడు భగవద్గీతలో గాని, భాగవతంలో కానీ అనేక అంశాలను పొందుపరిచి చెప్పారని, కళ్లకు కనిపించే లాగా భాగవతాన్ని చదువుతూ, అర్థాన్ని ప్రజలకు తెలియజేసిన నిష్ణాతులైనటువంటి, పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమం లోసమాజం అధ్యక్షులు వంగా నారాయ రెడ్డి, ఆగడూరు రఘు రామిరెడ్డి, పల్లే రమణారెడ్డి, రాయల సీమ భాగవత భక్త సమాజం మీడియా ఇంచార్జీ యాగంటి బాల కృష్ణారెడ్డి, మురుకుటి చిన్న గురువిరెడ్డి, రిటైర్డ్ తెలుగు పండితులు రామిరెడ్డి, ఉపాధ్యాయుడు నారాయణస్వామి, శివనారాయణ రెడ్డి, వీర గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామకృష్ణారెడ్డి, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మేధావులు పెద్దలు మహిళలు.

# పిడుగురాళ్లలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దూదేకుల ఖాసీం సైదా టీం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 14 :**



జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ దూదేకుల ఖాసీం సైదా టీం ఆధ్వర్యంలో శనివారం పిడుగురాళ్ల పట్టణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన గురజాల నియోజకవర్గం సమన్వయకర్త కటికం అంకారావు చేతులమీదగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి, ఓటమిని సైతం పట్టుదలగా మార్చి ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎన్నో పోరాటాలు చేస్తూ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తనదైన శైలితో పరిపాలన అందిస్తున్నారని, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేస్తూ, వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని, తన సొంత సొమ్మును పార్టీ కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఖర్చు పెడుతూ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ సూచన మేరకు అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలో వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టామని అన్నారు, రాబోయే రోజుల్లో పార్టీ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి జనసేన పార్టీ మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం, దాచేపల్లి మండల అధ్యక్షులు పాముల కిషోర్, గురజాల మండల అధ్యక్షులు ఉప్పిడి నరసింహారావు, పిడుగురాళ్ల మండల కార్యదర్శి మందా జెస్సి, షేక్ గఫూర్, దూదేకుల ఖాసీం, వీరమహిళలు సింగంశెట్టి వెంకట రమణ, కొత్త అరుణ, షేక్ ఇస్మాయిల్,సంపత్, సిద్దెల సతీష్, నకరికంటి నర్సి, వెంకటాద్రి, పెద కొలిమి కిరణ్ కుమార్, బూర్స వీరయ్య, గుంజి నాగుల్ మీరా, రామదాసు, చింతకాయల కళ్యాణ్, గురసాలా ప్రసాద్, బీమా వెంకటేష్, భవిరిశెట్టి శ్రీనివాసరావు, సైదావలి, కోలా చరణ్, సయ్యద్ ఖాసీం, బాషా తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గుంత వారి వివాహ వేడుకలు

**హాజరైన పలువురు రాజకీయ నాయకులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల చిన్న జొన్నగిరి గ్రామంలో వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుంత దేవి,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రాఘవేంద్ర దంపతుల కుమార్తె ప్రియాంక పెళ్లి వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం రోజున జరిగాయి.ఈ వివాహ వేడుకలకు పలువురు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వివాహ వేడుకలకు హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులను గుంత బ్రదర్స్ ఆంజనేయులు,రాఘవేంద్ర లు శాలువాలను వేసి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,ఎమ్మెల్సీ మధుసూదన్, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ విజయ మనోహరి,కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి,నాగరత్నమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి తిప్పయ్య స్వామి,మాజీ గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్,ఏడిసిసి మాజీ చైర్మన్ వీర,మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారుడు హనుమంతు,జడ్పిటిసి పులికొండ నాయక్,మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప, ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణు రాయల్,మారెళ్ళ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,కారం భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,శ్రీరంగడు, రాఘవరెడ్డి,బాలన్న,విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,పెరవలి సర్పంచ్ మల్లికార్జున,రాంపురం గంగాధర్, గోవిందరాజులు,నీలా మనోహర్,మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్, మనోహర్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..







వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది. పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి. ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్పెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లు, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!



మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?







చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయిల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ( టీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..







పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది.

గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.



# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..



సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

# ఈ అందగత్తె మోడల్ అనుకునేరు..



ఈశాన్య రాష్ట్రం మిజోరాం సహా తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరిగి.. మూడు చోట్ల బీజేపీ, ఓ చోట కాంగ్రెస్, మరోచోట ప్రాంతీయ పార్టీ అధికారంలోకి వచ్చాయి. మిజోరాంలో జెడ్‌పీఎం విజయం సాధించింది. ఆ పార్టీ నుంచి ఓ అందమైన అమ్మాయి ఎమ్మెల్యేగా గెలిచారు. జోరాం పీపుల్స్ మూమెంట్ పార్టీ తరఫున 32 ఏళ్ల బారిల్ వన్నెసంగి గెలుపొందారు. ఆమె అతి చిన్న వయస్కురాలైన మరో రికార్డు క్రియేట్ చేశారు. మిజోరాం శాసనసభ ఎన్నికల్లో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. మొత్తం 40 స్థానాలున్న మిజోరాంలో ఆ కూటమికి 27 సీట్లు దక్కాయి. ఇక, ఆ పార్టీ నుంచి రేడియో జాకీ 32 ఏళ్ల బారిల్ వన్నెహ్‌సాంగి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో అత్యంత చిన్న వయస్కురాలైన మిజోరాం ఎమ్మెల్యేగా ఆమె రికార్డు సృష్టించారు. ఐజ్వాల్ సౌత్-3 నియోజకవర్గం నుంచి వన్నెహ్‌సాంగి 1,414 ఓట్ల మెజార్టీతో ఎంఎన్‌ఎఫ్ అభ్యర్థిపై విజయం సాధించారు. మొత్తం ముగ్గురు మహిళలు విజయం సాధించగా.. వారిలో వన్నెహ్ ఒకరు. ఇన్‌స్టాగ్రామ్‌లో పాపులర్ అయిన రేడియో జాకీకి.. 2.5 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. మిజోరాం ఫలితాల తర్వాత ఆమె లింగ సమానత్వం గురించి గట్టిగా మాట్లాడారు. మహిళలు తమ అభిరుచి అనుగుణంగా ముందుకెళ్లాలని సాంగి సూచించారు. 'మనకు నచ్చినది, అభిరుచికి తగినది ఏదైనా చేయడం గురించి మన జెండర్ మనల్ని నిరోధించదని మహిళలందరికీ నేను చెప్పాలనుకుంటు న్నాను.. అది మనం మక్కువతో ఉన్నదాన్ని తీసుకోకుండా నిరోధించదు.. ఏ కమ్యూనిటీ లేదా సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా వారికి ఇదే నా సందేశం.. వాళ్లు ఏదైతేనే చేపట్టాలనుకుంటున్నారో వారు దాని కోసం మాత్రమే ముందుకెళ్లాలి' అని తెలిపారు. విజయంపై మాట్లాడుతూ.. 'మార్పు కోసం ఓటు వేసిన ప్రజలకు నా గెలుపును అంకితం చేస్తున్నాను.. రంగాల వారీగా అభివృద్ధిని తీసుకురాగల పాలనా మార్పును ప్రజలు కోరుకున్నారు.. కాబట్టి, మాకు అనుకూలంగా ఓట్లు వేసిన ప్రజలందరికీ నేను ఈ విజయాన్ని ఆపాదిస్తాను.. వ్యక్తిగత ప్రయోజనాలు, బంధుప్రీతి, అవినీతికి దూరంగా ఉండి రాష్ట్ర అభివృద్ధి, అభివృద్ధి కోసం ఉమ్మడి సాధనలో అందరూ ముందుకు వచ్చి మాతో చేతులు కలపాలని నేను కోరుతున్నాను. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉండండి' అని ఆమె పిలుపునిచ్చారు. ఇక, షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన వన్నెహ్‌సాంగి.. టీవీ ప్రజెంటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రాజకీయాల్లోకి వచ్చి మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారి పోటీచేశారు. ఐజ్వాల్ సిటీలో ఓ స్థానం నుంచి కార్పొరేటర్‌గా గెలిచారు. ఈ ఎన్నికల్లో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరఫున ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. కాగా, మిజోరాం ఎన్నికల్లో పోటీ చేసిన 174 మంది అభ్యర్థుల్లో 16 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. వీరిలో ఇద్దరు రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయడంతో 18 స్థానాల్లో మహిళా అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపడ్డారు.

# ఇంట్లోనే కూర్చుని సంపాదన అంటే నమ్మొద్దు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం



భారత పౌరులకు ఆర్థికంగా నష్టం చేకూర్చేలా, భారతీయుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించేలా పలు మొబైల్ యాప్‌లు ఉన్నాయని, అందుకే వాటిపై నిషేధం విధించాలని నిర్ణయించామని ఈ ఏడాది మొదట్లో కేంద్రం తెలిపింది. ఇందులో భాగంగా 232 యాప్‌లను నిషేధించింది. వీటిలో బెట్టింగ్ యాప్‌లు కూడా ఉన్నాయి. కాగా, పార్ట్-టైమ్ ఉద్యోగాల పేరుతో జనాలను నిలువునా దోచుకుంటున్న పలువురి కేటుగాళ్ల ఆటకట్టించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ఐటీ శాఖ.

వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న వెబ్‌సైట్లపై చర్యలకు ఉపక్రమించింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు దాదాపు 100కుపైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటీ సమాచార ప్రసార శాఖ నిషేధించింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ వెబ్‌సైట్లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నారని అందులో పేర్కొంది.

వ్యవస్థీకృతంగా అక్రమ పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై హోం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (%×4జ%) విభాగం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే గతవారం ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి.. వాటిని తక్షణమే నిషేధించాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీ శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కి పైగా వెబ్‌సైట్లపై నిషేధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ సైట్లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నారని వెల్లడించింది.

డిజిటల్ ప్రకటనలు, చాట్ మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు గుర్తించింది. ఆర్థిక మోసాల ద్వారా వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీ, విదేశీ ఏటీఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీల్యాండరింగ్‌కు పాల్పడుతున్నట్టు తాము గుర్తించామని ఐటీశాఖ పేర్కొంది. అయితే, నిషేధించిన వెబ్‌సైట్ల వివరాలను మాత్రం కేంద్రం వెల్లడించలేదు.

ఈ సందర్భంగా పార్ట్‌టైం జాబ్‌లు పేరుతో జరుగుతున్న మోసాలపై కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు చేసింది. 'ఇంట్లోనే కూర్చుని సంపాదన' వంటి ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు ఆకట్టుకుంటారని, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులను ఎక్కువగా టార్గెట్ చేస్తారని తెలిపింది. 'అలాంటి ప్రకటన క్లిక్ చేయగానే.. వారి ఏజెంట్లు వాట్సప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాల్లో వినియోగదారులతో మాట్లాడుతారు. వీడియోలు లైక్ చేయడం, సబ్‌స్క్రైబ్ చేయడం, రేటింగ్ ఇవ్వడం వంటి టాస్క్‌లు చేసి ఇంట్లోనే కూర్చుని డబ్బు సంపాదించొచ్చు అంటూ బుట్టలో వేసుకుంటారు. ముందు కొంత కమిషన్ ఇచ్చి.. ఆ తర్వాత లాభాల ఆశజూపి పెట్టుబడి మోసాలకు పాల్పడుతారు' అని కేంద్రం తెలిపింది. ఇలాంటి మోసాల పట్ల జనం చాలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తెలియని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు చేయొద్దని సూచించింది. ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ మహాదేవ్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడుతోన్న 22 యాప్‌లు, వెబ్‌సైట్లను కేంద్రం నిషేధం విధించిన విషయం తెలిసిందే. వాటిలో మహదేవ్, రెడ్డీఅన్నప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి. ఈ ఏడాది తొలినాళ్లలో చైనా సహా 230కిపై యాప్‌లు, వెబ్‌సైట్‌లను నిషేధించింది.

# దేశంలోని మెజార్టీ హత్యల వెనుక ప్రధాన ఉద్దేశాలివే..

జాతీయ నేర గణాంకాల విభాగం గతేడాది దేశంలో జరిగిన హత్యలు, ప్రమాదాలు సహా పలు నేరాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. ముందు రెండేళ్లతో పోల్చితే గతేడాది హత్య కేసులు తగ్గడం సానుకూల అంశం. అయితే, దేశంలో జరుగుతున్న హత్యల వెనుక సాధారణ ఉద్దేశాలే అధికంగా ఉన్నాయని చెప్పింది. తర్వాతి స్థానంలో వ్యక్తిగత వైరం, అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారాలు వంటవి ఉన్నట్టు నివేదిక తెలిపింది.

దేశంలో జరుగుతున్న హత్యల వెనుక అత్యంత సాధారణ కారణాలను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) తాజా నివేదిక వెల్లడించింది. గతేడాది దేశంలో 28,522 హత్య కేసులు నమోదుకాగా.. రోజువారీ సగటు 78గా ఉందని తెలిపింది. అయితే, 2020,2021 సంవత్సరాలతో పోల్చితే హత్య కేసులు తగ్గడం కాస్త ఊరట కలిగించే అంశం. క్రైమ్ ఇన్ ఇండియా 2022 నివేదిక ప్రకారం.. 2021లో 29,272, 2020లో 29,193 కేసులు నమోదయ్యాయి. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. గతేడాది అక్కడ 3,491 ఎఫ్ఐఆర్‌లు నమోదుకాగా.. తర్వాతి బిహార్ (2,930), మహారాష్ట్ర (2,295), మధ్యప్రదేశ్ (1,978), రాజస్థాన్ (1,834), పశ్చిమ్ బెంగాల్ (1,696) నిలిచాయి.

అత్యల్పంగా సిక్కిమ్‌లో 9, నాగాలాండ్ 21,



మిజోరాం 31, గోవా 44, మణిపూర్‌లో 47 కేసులు నమోదయ్యాయి. కేంద్రపాలిత ప్రాంతాల విషయానికి వస్తే ఢిల్లీలో 509 హత్య కేసులు నమోదుకాగా.. జమ్మూ కశ్మీర్ (99), పుదుచ్చేరి (30), చండీగఢ్ (18), దాద్రానగర్ హవేలీ, డామన్ దయ్యూ (16), అండమాన్ నికోబార్ దీవులు (7), లడఖ్ (5), లక్షద్వీప్ (0)గా ఉన్నాయి. హత్యకు గురైనవారిలో 95.4 శాతం మంది 20 దాటిన పెద్దవాళ్లే. మొత్తం బాధితుల్లో 8,125 మంది మహిళలు కాగా, పురుషులు 70 శాతం మంది ఉన్నారు. గతేడాది హత్యకు గురైన వారిలో తొమ్మిది మంది థర్డ్ జెండర్లు కూడా ఉన్నారు. 2022లో అత్యధిక హత్య కేసుల్లో 9,962 కేసులతో 'వివాదాలే' కారణమని డేటా వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా 1,130 కేసులు కాగా.. తర్వాతి తమిళనాడు (1,045), బీహార్ (980), మధ్యప్రదేశ్ (726), ఉత్తరప్రదేశ్ (710) వివాదాల కేసులు నమోదయ్యాయి.

గతేడాది వివాదాల తర్వాత 'వ్యక్తిగత పగ లేదా శత్రుత్వం' కారణంగా జరిగిన హత్య కేసులు ( 3,761) ఉన్నాయి. ఈ జాబితాలో బీహార్ (804), మధ్యప్రదేశ్ (364), కర్ణాటక (353) అగ్రస్థానంలో నిలిచాయి.

%చీజ=దీ% డేటా ప్రకారం వరకట్నం, క్షుద్రపూజలు, నరబలి మత, కులతత్వం, రాజకీయ కారణాలు, వర్గ వైరుధ్యం, పరువు హత్య, ప్రేమ వ్యవహారాలు ఇతర ఉద్దేశాలు ఉన్నాయి. కుటుంబ వివాదాలు, అక్రమ సంబంధాలు, తీవ్రవాదం/ తిరుగుబాటు, దోపిడీలు, ముఠా వైరం, ఆస్తి/ భూమి తగాదాలు, చిన్న చిన్న తగాదాలు కూడా 2022లో హత్యలకు కారణమయ్యాయి. ప్రధాన నగరాల విషయానికి వస్తే అత్యధిక హత్యలతో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా.. తర్వాత ముంబయి ఉన్నాయి. సురక్షిత నగరాల్లో కోల్‌కతా, పుణే, హైదరాబాద్ నిలిచాయి.



# అధిక వడ్డీ ఆశతో డబ్బులేస్తున్నారా?




బ్యాంకులు అధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయని మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా? అయితే, ఎఫ్‌డీల్లోనూ కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. అసలు ఫిక్స్‌డ్ డిపాజిట్ వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి, ఎందుకు బ్యాంకులో డబ్బులు దాచుకోకూడదు అనేందుకు 5 రకాల కారణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అధిక వడ్డీ ఆశతో బ్యాంకులో డబ్బులేస్తున్నారా? కష్టపడి సంపాదించిన డబ్బులను ఎలాంటి రిస్క్ లేకుండా అధిక వడ్డీ అందించే పెట్టుబడి మార్గంలో పెట్టి రాబడి అందుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. అలాంటి వారు ముందుగా ఆలోచించేది బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలే. ఇటీవలి కాలంలో బ్యాంకులు సైతం గరిష్ఠ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కొన్ని స్పెషల్ స్కీమ్స్ ద్వారా అదనపు వడ్డీని అందిస్తున్నామని చెబుతున్నాయి. దీంతో ఆయా పథకాల్లో తమ డబ్బులను డిపాజిట్ చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం చాలా బ్యాంకుల్లో 7 శాతానిపైగా వడ్డీ రేట్లు ఉన్నాయి. మంచి రాబడి కోరుకునే వారు ఇప్పుడు డిపాజిట్ చేయడానికి మంచి సమయంగా చెప్పవచ్చు. కొన్ని చిన్న బ్యాంకుల్లో ఏకంగా 9 శాతం మేర వడ్డీ రేట్లు ఉన్నాయి. అయితే, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వాటిలో ఉండే ప్రతికూలతలు సైతం తెలుసుకోవాలి. చాలా మందికి పోస్ట్ ట్యాక్స్ రిటర్న్ అనేవి 5 శాతం వడ్డీతో అందుతాయి. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్ అమౌంట్ పై వచ్చే వడ్డీ పైనా ట్యాక్స్ పడుతుంది. రాబడి తగ్గిపోతుంది పన్నుల కారణంగా మీ చేతికి అందే సంపద మొత్తం చాలా తగ్గిపోతుందని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణ ప్రకారం చూసుకుంటే దీర్ఘకాలంలో మీ రాబడిలో భారీగా కోత పడుతుంది.

ఉదాహరణకు పైన పేర్కొన్నట్లు 5 శాతం రిటర్న్ అనేవి యావరేజ్ కన్స్యూమర్ ఇన్‌ఫ్లేషన్ రేటుతో పోల్చినట్లయితే చాలా తక్కువ అని చెప్పవచ్చు. ఇది దీర్ఘకాలంలో మీ సంపదను మరింత తగ్గిస్తుంది. ట్యాక్స్ సేవింగ్స్‌కు సరైనది కాదు ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్‌లోని సెక్షన్ 80సీ కింద ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా మంది 5 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతుంటారు. సెక్షన్ 80 సీ ద్వారా ట్యాక్స్ డిడక్షన్ లిమిట్ రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా వచ్చే రాబడి ట్యాక్స్ పరిధిలోకి వస్తుంది కాబట్టి ట్యాక్స్ సేవింగ్స్ కోసం ఎఫ్‌డీ చేయడం అంత ప్రభావవంతమైన ఎంపిక కాదని చెప్పవచ్చు. ముఖ్యంగా శాలరీ అందుకునే వారు, ఇతర వేతన జీవులు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు కాకుండా పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి ఇతర ట్యాక్స్ ఫ్రీ రిటర్న్ ఇచ్చే పథకాలను ఎంచుకోవడం ఉత్తమం. రూ.5 లక్షల వరకే బీమా కవరేజీ మీరు బ్యాంకులో ఎంత మొత్తంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినా మీకు రూ.5 లక్షల వరకే ఇన్సూరెన్స్ భద్రత ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ ఆధ్వర్యంలోని డీఐసీజీసీ ఇన్సూరెన్స్ అనేది రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తుంది. అయితే, పోస్టాఫీసు స్కీమ్ పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, కేవీపీ వంటివి గ్యారంటీ రిటర్న్ ఇస్తాయి. వాటికి కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది. అలాగే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా ఉంటాయి. దీర్ఘకాలం పాటు ఇన్వెస్ట్ చేసి మంచి రాబడి కోరుకునే వారికి ఎఫ్‌డీ సరైన మార్గం కాదనే చెప్పాలి. బ్యాంక్ ఎఫ్‌డీతో పోలిస్తే పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ అనేవి ట్యాక్స్ ఫ్రీ రిటర్న్ అందిస్తాయి. అలాగే పలు మ్యూచువల్ ఫండ్స్ సైతం దీర్ఘకాలంలో ఎక్కువ రాబడిని ఇస్తాయి. అయితే, మ్యూచ్యువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారు నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

# ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి అప్‌డేట్ చేయాల్సిందేనా?



మీరు ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలకుపైగా అయిందా? అప్పటి నుంచి దాంట్లో ఏం అప్‌డేట్ చేయలేదా? మరి 10 సంవత్సరాల వరకు అప్‌డేట్ చేయకుంటే ఇప్పుడు చేయాలని పలు కథనాలు వస్తున్న సంగతి తెలిసిందే. మరి ఇలాంటి వారు కచ్చితంగా ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాల్సిందేనా? దీనిపై యూఐడీఏఐ ఏం చెబుతోంది చూద్దాం. ఆధార్ కార్డు.. భారత పౌరులందరికీ ఇది తప్పనిసరి. ఇది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంటు అన్న సంగతి తెలిసిందే. ఆధార్ కార్డులో అన్ని వివరాలు సరిగా ఉండాలి. పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, అడ్రస్ ఇలా అన్నీ సరిగా ఉన్నప్పుడే ప్రయోజనాలు దక్కుతాయి. ఇప్పుడు దాదాపు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా ఆధార్‌తో ముడిపడి ఉంటున్నాయి. ఆ ఆధార్‌లో అడ్రస్ సరిగా లేనప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటివి కూడా పొందలేరు. అయితే మరి ఆధార్ కార్డులో ఏదైనా డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకు ఉచితం అన్న సంగతి తెలిసిందే. ఏమైనా మార్పులుంటే ఈ లోపే చేసుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని భారత పౌరులకు సూచిస్తోంది. ఇంకా పదేళ్ల కిందట ఆధార్ కార్డు పొందిన వారు, అప్పటి నుంచి ఒక్కసారి కూడా అప్‌డేట్ చేయకుంటే చేసుకోవాలని సూచన చేస్తోంది. అయితే ఇది తప్పనిసరి మాత్రం ఏం కాదని స్పష్టం చేసింది. కానీ.. అప్‌డేట్ చేసుకుంటే మంచిదని ప్రోత్సహిస్తూ వస్తోంది.

ఆధార్ కార్డు తీసుకొని చాలా ఏళ్లయిందను కుందాం. మీరు ఈ మధ్యలో ఊరు మారినా, ప్రాంతం మారినా, సిటీకి వెళ్లినా.. అడ్రస్ మారుతుంది. అప్పుడు ఆధార్ కార్డులో కూడా అడ్రస్ మార్చుకోవడం ఉత్తమం. అడ్రస్ సరిగా లేకుంటే పాన్ కార్డు, ఆధార్, పాస్‌పోర్ట్ సహా బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివి కూడా పొందలేరు.

ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డుకు సంబంధించి ఇంకా ఆధార్ కార్డుకు సంబంధించి ఏదైనా అనుమానం/సందేహాలు ఉంటే 1947 నంబర్‌కు కాల్ చేయొచ్చు. ఇది టోల్ ఫ్రీ నంబర్. దాదాపు అన్ని భాషల్లో కస్టమర్ సర్వీస్ ప్రతినిధులు అందుబాటులో ఉంటారు. ఆధార్ కార్డులో అడ్రస్ అప్‌డేట్ చేసుకునేందుకు గుర్తింపు, అడ్రస్ కోసం.. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు లేదా ఏదైనా ఐడెంటిటీ కార్డు ఉంటే సరిపోతుంది. కేవలం ఐడెంటిటీ కోసమైతే పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, 10 మెమో ఉండాలి. కేవలం అడ్రస్ అప్‌డేట్ కోసం ఎలక్ట్రిసిటీ/వాటర్/గ్యాస్ బిల్ (గత 3 నెలలవి), బ్యాంక్/పోస్టాఫీస్ పాస్‌బుక్, రెంట్/లీజ్/లైసెన్స్ అగ్రిమెంట్ ఏదైనా సరిపోతుంది. అయితే ఆన్‌లైన్ నుంచి అడ్రస్, డాక్యుమెంట్లు మాత్రమే అప్డేట్ చేసుకోవచ్చు. ఇతర సేవల కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్ అప్‌డేషన్ కోసం ఏ డాక్యుమెంట్లు కూడా అవసరం లేదు.

# బంపర్ బొనాంజా.. డిపాజిట్ వడ్డీ రేట్లు భారీగా పెంచిన దిగ్గజ బ్యాంక్..

ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకు అదిరిపోయే శుభవార్త ప్రకటించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ఇవాల్టి నుంచే (డిసెంబర్ 11) అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఈ బ్యాంకు శుభవార్త చెప్పడం విశేషం.

దిగ్గజ బ్యాంకు.. కోటక్ మహీంద్రా బ్యాంకు కీలక ప్రకటన చేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచేసింది. ఎంపిక చేసిన టెన్యూర్లపై ఇది వర్తిస్తుంది. రూ. 2 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. 2023, డిసెంబర్ 11 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. కోటక్ మహీంద్రా బ్యాంకు ఇప్పుడు జనరల్ సిటిజెన్లకు 2.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం,




సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.మరోవైపు సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ వస్తోంది. బ్యాంక్ తాజాగా 3 సంవత్సరాల నుంచి 4 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచేసింది. దీంతో ఇది గతంలో 6.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి చేరింది. ఇక నాలుగేళ్ల టెన్యూర్ నుంచి ఐదేళ్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచింది. దీంతో ఇది గతంలో 6.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి పెరిగింది. ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయనేది చూద్దాం. 7-14 రోజుల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 2.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం వడ్డీ వస్తుంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.

రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేట్లు..

కోటక్ మహీంద్రా బ్యాంక్ రికరింగ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు అయితే 6.50 శాతం నుంచి 7.70 శాతం వరకు ఇస్తోంది. ఇక ఇది 6 నెలల నుంచి 10 ఏళ్ల టెన్యూర్‌పై వర్తిస్తుంది. 15, 18, 21 వరుసగా సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.20 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.70 శాతం వడ్డీ వస్తుంది.

# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్



ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్స్ట్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.

# ఉస్తాద్ ప్రచారంలో బిజీగా హరీష్ శంకర్





ప్రస్తుతం హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. దీనిప్రచారంలో భాగంగా దర్శకుడు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ప్రీలుక్ పోస్టర్ విడుదలైనప్పుడు వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. ప్రీలుక్ పోస్టర్‌లో హీరో వెనక నుంచి తీసిన ఫొటో ఉండటంతో అందులో ఉన్నది పవన్ కల్యాణ్ కాదు, హరీశ్ శంకరే స్వయంగా డూప్‌గా నటించారనే వార్తలు వైరల్ అయ్యాయి. టీజర్ విడుదలైన తర్వాత కూడా కొందరు ప్రేక్షకులు ఆయనే డూప్‌గా నటించారని అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ డూప్‌గా నటించలేదని స్పష్టం చేశారు. ఆ రూమర్లు చూసి తాను బాధ పడలేదని, పవన్‌తో తనను పోల్చడం, తాను ఒక స్టార్ హీరోలా కనిపిస్తున్నానని జనం అనుకోవడం తనకు సంతోషాన్నిచ్చిందని సరదాగా అన్నారు. చిత్ర పరిశ్రమలో బాడీ డూప్‌ను ఎందుకు ఉపయోగిస్తారనే విషయంపై కూడా హరీశ్ శంకర్ వివరణ ఇచ్చారు. షూటింగ్ సమయంలో హీరోలకు చిన్న గాయం తగిలినా షూటింగ్ షెడ్యూల్స్ మొత్తం అస్తవ్యస్తమవుతాయని, దీనివల్ల నిర్మాతలకు కోట్ల రూపాయల నష్టం వస్తుందని ఆయన తెలిపారు. అందుకే హీరోల భద్రతను దృష్టిలోఉంచుకుని, రిస్క్ ఎక్కువగా ఉండే సన్నివేశాల్లోనే డూప్స్‌ను

# బేబీ పింక్ లెహంగాలో ఆకట్టుకుంటున్న బేబమ్మ.. లుక్స్ అదుర్స్!



ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఎక్కువగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ను ఉపయోగిస్తూ తమ అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. దీఎ: మీఖసస్త్రబ =వసఎఎ । 12 మీఖతీ 2026 1:00ాావీ ాాష్ట్రుతీవ: ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఎక్కువగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ను ఉపయోగిస్తూ తమ అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఒకవైపు హీరోయిన్ గా బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులకు ఎప్పటికప్పుడు చేరువలో ఉండడానికి గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహిస్తూ మరీ.. వాటిని షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మొదటి సినిమాతోనే 100 కోట్ల క్లబ్లో చేరి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. కన్నడ ఇండస్ట్రీకి చెందిన కృతి శెట్టి.. తెలుగులో సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాలో బేబమ్మ క్యారెక్టర్ లో తన పాత్రలో లీనం అయిపోయి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇందులో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా నటించారు. పైగా దర్శకుడికి, ఈ నటీనటులు ఇద్దరికీ కూడా ఈ సినిమా మొదటి సినిమా కావడం గమనార్హం . మొదటి సినిమానే అయినా అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. వంద కోట్ల క్లబ్లో చేరి మెప్పించారు. పైగా ఈ చిత్రానికి బోలెడు అవార్డులు కూడా లభించాయి. – పవన్ డూప్ గా హరీష్.. అసలు నిజమేంటి? ఈ సినిమా ఇచ్చిన ఫలితం ఈమెకు వరుసగా అవకాశాలు అందించింది. అలా నానితో కలిసి శ్యామ్ సింగరాయ్, నాగచైతన్య, నాగార్జున కలయికలో వచ్చిన బంగార్రాజు సినిమాలో నాగచైతన్య సరసన నటించి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక తర్వాత ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే, అన్నగారు వస్తారు ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా మంచి విజయాన్ని అందించలేదు. కానీ ఇప్పుడు కోలీవుడ్లో బిజీ అయిపోయిన ఈమె.. మరొకవైపు అభిమానులను ఆకట్టుకోవడానికి మీడియాలో బిజీగా మారిపోయింది. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా బేబీ పింక్ కలర్ లో లెహంగా ధరించి.. తన అందాలతో మెస్మరైజ్ చేసింది. భిన్నమైన ఫోటోషూట్ తో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది కృతి శెట్టి. ప్రస్తుతం పింక్ కలర్ లెహంగాలో తన మేని ఛాయను మిళితం చేస్తూ .. షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కృతి శెట్టి ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే..ప్రదీప్ రంగనాథన్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే రొమాంటిక్ డ్రామా చిత్రంలో నటించిన ఈమె.. జయంరవి ప్రధాన పాత్రలో నటిస్తున్న జీనీ అనే భారీ బడ్జెట్లో భాగమైంది. అలాగే టోవినో థామస్ సరసన మలయాళ చిత్రం ఏ ఆర్ ఎం లో కూడా నటిస్తోంది.

# ధురందర్-2 నుంచి ఆరి ఆరి పాట విడుదల




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కలయికలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రేజీ సీక్వెల్‌కు సంబంధించి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'ఆరి ఆరి' సాంగ్‌ను చిత్రబృందంగురువారం విడుదల చేసింది. 2003 నాటి పాపులర్ బాంబే రాకర్స్ ÷ాటను శాశ్వత్ సచ్‌దేవ్ ఆధునిక బీట్స్‌తో రీమిక్స్ చేయగా, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ పాట విజువల్స్ అదరగొడుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ 310 మిలియన్లకు పైగా వ్యూస్‌తో రికార్డులు సృష్టించగా, తాజాగా విడుదలైన ఈ సాంగ్ సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది.దాదాపు రూ.400 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ జస్కిరాత్ సింగ్ రంగీ మరియు హమ్జా అనే రెండు విభిన్న పాత్రల్లో ద్విపాత్రాభినయం చేయబోతున్నాడు. అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్ మాధవన్ వంటి అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం భారత గూఢచారి వ్యవస్థ చుట్టూ సాగే హై–వోల్టేజ్ డ్రామాగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ఉగాది, ఈద్ పండుగల సందర్భంగా మార్చి 19, 2026న హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక మార్చి 18 సాయంత్రం నుంచే భారీ ఎత్తున పెయిడ్ ప్రివ్యూలు ప్రదర్శించనుండగా, అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఇప్పటికే ఈ చిత్రం 'స్త్రీ 2' రికార్డులను అధిగమించి ఆల్–టైమ్ రికార్డ్ దిశగా దూసుకుపోతోంది.

# వృషకర్మ కోసం నాగచైతన్య కసరత్తుల



యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ–గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానుల్గ ÷ర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు.

# అక్షయ్ కుమార్ భూత్ బంగ్లా టీజర్ విడుదల

బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్–కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.




Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.